# ఛూ తోమస్

## “పరలోకం వాస్తవమైనది”

## వీడియో డాక్యుమెంటరీ

1992 వ సంవత్సరములో ఛూ తోమస్ అనే  ఆమె కొరియన్ అమెరకన్ తిరిగి జన్మించి క్రైస్తవరాలిగా మారినది.  ఆమె మార్పు నొందిన రెండు సంవత్సరముల తరువాత ఏది ఆమె కథను  ప్రత్యేకపరిచినది?  ఛూ పజరేయుడైన యేసును దర్శించబడినది.  ఆమె పలుమార్లు పరలోకమును దర్శించినది మరియు నరకమును రెండు సార్లు చూచినది.

“పరలోకము వాస్తవమైనది.” అను పుస్తకములో తన అనుభవములను వివరిస్తు ఒక పుస్తకమును రచించినది. అది 2003వ సంవత్సరములో విడుదల చేయబదినది.

విడుదలయిన ఒక సంవత్సరములోనే ఈ పుస్తకము అధికముగా అమ్ముడయినది.మరియు అమెరికలోని టాప్ పది పుస్తకములలో ఒకటిగా మారినది.

ఏ విధముగా ఒక సామాన్య గృహస్తురాలు, కొద్దిపాటి ఆంగ్లమును మాట్లాడుతు, పుస్తకమును రాయటము వీలుకాని ఈమె సంవత్సరములో పుస్తకమును విడుదల చేసి, అది బహూగా అమ్ముడయినట్లు చేసినది?

పరలోకము వాస్తవమైనది” ఇది ఛూ తోమస్ యదార్ధగాథ....

### ...........ఛూ తోమస్ మాట్లాడుచున్నది..........

మంచిది.

పరలోకమందున్న తండ్రి సాక్ష్యమిచ్చుటకు నాకు అవకాశమిచ్చినందుకు వందనాలు హల్లెలూయా.  నేను 1992వ సంవత్సరములో క్రైస్తవరాలిగా మారినాను. నేను చర్చికి వెళ్లిన కొద్ది దినములలోనే యేసుతో ప్రేమలో పడ్డాను. నా జీవితంలోని ప్రతి దానిని ఆయనకు సమర్పించాలని నిర్ణయించుకొన్నాను.  అంటే........

“పరలోకము వాస్తవమైనది”  అనే పుస్తకమును గూర్చి కొద్దిగా చెప్పాలనుకొనుచున్నాను .  రూపాంతరము చెందిన శరీరముతో  ప్రభువైన యేసు నన్ను పరిహేడు సార్లు నన్ను పరలోకమునకు తీసుకొనిపోయాడు.నా శరీరాన్ని దీనికి ముందుగా ఆయన ఒక్కొక్కటిగా సిద్ధం చేశాడు.  1994లో ఆయన నన్ను పరిశుద్ధాగ్నితో నింపాడు,  ఒక నెల తర్వాత సంఘ ఆకాధన సమయంలో ఆయన తనను తాను  ప్రత్యక్షపరచుకొన్నాడు.  తర్వాత 1995 వ సం॥లో ఈస్టర్ ఆదివారం నాడు ఆయన మరొక్కసారి నా శనీరాన్ని అభిషేకించెను.  నా యొక్క ప్రార్ధన సమయంలో సంఘంలో కూర్చొని యుండగా నా శరీరమంతా కంపించియుండెను.  చూడండి నా శరీరము అంతయును కూడా వెనుకకు ముందుకు కదులుచున్నది.  ఒక వేళ అలా నేను చేయనియెడల పొట్ట అంత గట్టిపడి పగిలిపోయి వుండేది.  అందుచేతనే నేను వెనకకు ముందుకు కదులుచున్నాను.  కనుక మీరు నాశరీరము గురించి చెడ్డగా భావించవద్దు.  ఈ విధంగా పరిశుద్ధాత్మ చేయబడుచున్నాడు.  ఎందుకనగా నేను యేసును గూర్చిమాట్లాడుతున్నాను. ఈ సంగతులు జరిగిన పిదప ఆయన నన్ను పరిశుద్ధాత్మతో అభిషేకించెను భాషలలో, పరలోకపు కీర్తనలు,పరిశుద్ధ నవ్వుతో అభిషేకించాడు  మరియు  ఆ విధంగా 3 గంటల పాటు అభిషేకించబడి నేలపై పడియున్నాను, ఆ అభిషేకము తీవ్రంగా, శక్తివంతంగా ఉండుటచే నేను పైకి లేవలేక పోయినాను.  కొన్ని నెలల తర్వాత పాస్టర్ ల్యారి రాన్‌డోల్ఫ్ నన్ను గూర్చి ప్రవచించాడు.  దేవుడు నన్ను ప్రత్యేక రీతిలో వాడుకొన బోవుచున్నాడని చెప్పాడు.  ఆయన చెప్పిన ప్రవచనములన్ని నాలో జరిగినవి.   తర్వాత జనవరి 1996వ సం॥లో ప్రభువైన యేసు తన శరీరంతో నాకు కనబరుచుకున్నాడు.     నన్ను ఆయన ఏ విధంగా వాడుకొన బోవుచున్నాడో షుమారు 10 నిమిషాలు ఆయన నాకు ప్రత్యక్షమై చెప్పియున్నాడు.  పుస్తకములో ఉన్న రీతిగా ఆయన యొక్క ప్రణాళికను,  ఉద్దేశాలను  నాకు వివరించాడు.  కాని ఆయన నన్ను పరలోకమునకు తీసుకొని వెళ్లనున్నట్లు నాకు చెప్పలేదు.  పది మారులు అయిన తర్వాత 1996 లో రూపాంతరం చెందిన నా శరీరంతో ఆయన నన్ను పరలోకానికి తీసుకొని వెళ్ళాడు,  ఆయన ఆత్మ శరీరము వలె నా శరీరమును తీసుకు వెళ్ళాడు.  ఆయన నన్ను పరలోకమునకు తీసుకు వెళ్ళక ముందు ప్రతిసారి,  ఆయన నన్ను సముద్రం వైపుకు తీసుకొని  వెళ్ళేవాడు.  ఆయన నన్ను పరలోకానికి తీసుకెళ్లిన మొదటిసారి, ఆయనను

సముద్రపు ఒడ్డుకు తీసుకెళ్ళి నిర్మలమైన స్ఫటికమును చూపించాడు. తర్వాత మెరుస్తున్న పెద్ద స్వరంగ మార్గాన్ని చూపించాడు. తర్వాత ఆయన నన్ను పరలోకానికి కొని పోయాడు.

## అతిథి మాట్లాడుట

స్వరంగ మార్గం గుండా వెళ్ళుచున్న తర్వాత భూ వ్రాయుచున్నది.

" కొండ దిగువ నుండి ఉన్నటువంటి మార్గములో నేను ప్రభువుతో కలిసి నడిచాను. క్రమ క్రమముగా మేము ఒక పెద్ద తెల్లని భవంతి యొద్ద ఉన్నటువంటి తెల్లని గేటు వద్ద ఆగాము. మేము ఆ గేటు గుండా వెళ్ళి ఆ భవంతి వద్దకు వెళ్ళాము. మేము లోపలికి ప్రవేశించి ఒక విశాలమైన హాలు గుండా పెద్ద గదిలోనికి ప్రవేశించాము. మేము అలా లోపలికి వెళ్లాము. నేను క్రిందికి చూడగా మొట్ట మొదటిసారిగా ఒక విధమైనటువంటి వస్త్రమును నేను ధరించినట్టుగా కనుగొన్నాను.మరియు నా తలమీద బరువైనది

ఉండునట్లుగా భావించాను. నేను గమనించ కుండానే నా యొక్క తలపై అందమైపన కిరీటము పెట్టబడినది అని కనుగొనాన్నను. అప్పుడు ప్రభువును నేను నేరేగా చూచాను. ఆయన సంంహాసనాసీనుడై మెరుస్తున్న వస్త్రమును, బంగారు కిరీటమును పెట్టుకొని

ఉన్నారు. నాతో ఉన్నటువంటి వారు మోకరించి నేలపై సాగిలపడి ఆయనకు సమస్కారం చేయుచుండిరి. ఆ గదిలోనిఉన్నటువంటి గోడలు మెరుస్తున్నటువంటి రాళ్లతో నిర్మించబడినవి.వివిధమైన రాళ్లతో నిర్మించబడిన ఆగది వెచ్చగాను సంతోష కరముగాను మరియు వింతగాను ఉండెను. వెనుకెంటనే నేను ఆ తెల్లని భవంతి నుండి పర్వతం పైకి రెప్పపాటు కాలంలో వచ్చియున్నాము. మరల నేను సముద్రం వద్ద ఉండుట కనుగొన్నాను.

## భూ తోమస్ మాట్లాడుతున్నారు.

"మొట్టమొదటగా ఆయనే ఆయన సింహాసనపు గదిని చూపించాడు తర్వాత మేము పరలోక గది నుండి తారిగి వచ్చాము. తర్వాత మేము భౌతిక సముద్రం వద్ద కూర్చొని ఉన్నాము. తర్వాత ఆయన మాట్లాడుట ప్రారంభించాడు. మనము పరలోక రాజ్యమునకు వెళ్ళనున్నాము అని ఆయన చెప్పాడు. అక్కడికి వచ్చువారు విధేయులు మరియు స్వచ్ఛమైన హృదయం గల వారు మాత్రమే. మరియు ఆయన సువార్త ప్రకటించు ప్రాముఖ్యతను చెప్పాడు. తర్వాత ఆయన కొద్ది సేపు ఆగి మరల ఈ విధంగా చెప్పాడు. దశమ భాగం ఇవ్వలేని వారు అవిధేయులైన క్రైస్తవులు. మొదటి ప్రయాణంలో ఆయన చెప్పిన మాట అదే,

## అతిథి మాట్లాడుట

భూ అదే విధంగా పలుమార్లు పరలోకాన్ని దర్శించింది. ఆమె దర్శించిన ప్రతిసారి వ్రాయుచుండేది."

" రూపాంతరము చెందిన నా శరీరంతో కలిసి ప్రభువు వద్దకు నడిచాను. మరల ఆయన నన్ను పరలోకానికి తీసుకు వెళ్ళాడు. మరల మేము ఆ ద్వారము గుండా ప్రవేశించి మాయొక్క వస్త్రములను మార్చుకొనుటకు తెల్లని భవంతి వద్దకు వెళ్ళాము, మార్చుకున్న తర్వాత మేము బంగారపు వంతెన వద్దకు వెళ్ళాము. అది అంతయు కూడ నాకు సహజముగానే ఉండెను. నేను నమ్ముచున్నది ఏమనగా పరలోకమునకు వెళ్లిన ప్రతివారు ఈ విధంగానే వెళ్తారు."

## భూ తోమస్ మాట్లాడు తున్నారు.

తర్వాత ఆయన తనను పలుమార్లు పరలోకానికి తీసుకొని వెళ్లాడు. అక్కడకు నన్ను తీసుకెళ్లిన ప్రతిసారి ఆయన వివిధమైన సంగతులను చూపించాడు. ఆయన నాకు ప్రత్యేకమైన సంగతులు చూపించినప్పుడు ప్రతిసారి ఆయన ఇవి నా పిల్లల కొరకు సిద్ధపరచి యున్నాను అని చెప్పెను, వారికి ఏది ఇష్టమో నాకు తెలుసు. ఆయన నాకు సముద్రంన్ద్ చూపించి నా కుమారి చూడు ఈ సముద్రం ఎంత అందంగా ఉన్నదో అని అడిగెను. ఆయన, చేసలు పట్టుటకు తీసుకెళ్లినప్పుడు నాకు తెలుసు నా పిల్లలకు సముద్రమంటే ఇష్టమని, నాకు తెలుసు నా పిల్లలకు చేసలు పట్టటం ఇష్టమని,ఇందుచేతనే వారికి ఇష్టమైన అనేకమైనవి సిద్ధపరచి యున్నాను. ఈ భూమి కంటే వెయ్యిరెట్లు పరలోకం అందంగా ఉండుట చూచాను. కాని ఈ భూమి మీద చాలా ఉన్నవి. రహదారులు, భవంతులు, చెట్లు, బస్సులు, రాళ్ళు, పుష్పములు పరలోకం బయట ఇవి అన్నియు ఉన్నవి. అక్కడ అనేకమైనవి ఉన్నవి. కాని భూమి కంటే వెయ్యి రెట్టు అందమైనవి ఉన్నవి. అవి సౌందర్యమైనవి. పరలోకపు అందం వివరింప జాలనిది. అవి ఎంత అందంగా ఉన్నవో కూడ నేను వివరించలేను, అవి సౌౌందర్యమైనవి అంతె. మరియు యేసు మనలో ప్రతి ఒక్కరిని ఎలా ప్రేమించుచున్నాడో నేను గుర్తించాను. ఆయన నాతో మాట్లాడుచున్న విధానం ఎలా ఉందనగా " నేను నా పిల్లలను ఎంతగా ప్రేమిస్తున్నానో చూచావా మరియు ఇవన్నియు నా పిల్లల కొరకే చేసి యున్నాను", నీకు తెలుసు ఆయన తన పిల్లల కొరకు సిద్ధపరిచిన వాటినే చూపించుట కొరకే నన్ను తీసుకెళ్ళినాడు. కనుక ఆయన రాక మునుపే మనలో ప్రతీ ఒక్కరు మన కొరకు

పరలోకములో ఏది మనకొరకు ఎదురు చూచుచున్నదో తెలుసుకోవాలి, క్రైస్తవులందరు ఈ విషయం తెలుసుకోవాలని ఆశించుచున్నాము.
అప్పుడు వారు అక్కడకు ఆనందంతో వెళ్ళెదరు. అందుచేతనే ఆయన వీటిని నాకు కనుబరచినాడని అనుకొన్నాను. మీకు తెలుసా! ఈ విషయములన్నియు నాకు ఎక్కువగా చెప్పలేదు. కేవలం ఆయన నాకు కొన్ని సంఘటనలు మాత్రమే చూపించినాడు. అవసరమైన వాటినే ఆయన నాకు చెప్పుచున్నాడు. ఆయన ప్రేమగల దేవుడు ప్రభువా నీకు స్తోత్రము.

## అతిధి మాట్లాడుట

పరలోకపు అనుభవంతో పాటు ఛూ రెండు పర్యాయములు నరకం కూడ చూచినది. పరలోకపు అనుభవంతో పాటు ఛూ రెండు పర్యాయములు నరకం కూడ చూచినది. నరకమును గూర్చిన దర్శనం గూర్చి ఆమె ఈ విధంగా వ్రాసినది. లోతైన గుంటలో నుండి దట్టమైన పొగలు రావడం నేను చూచాను. అది అగ్ని పర్వతం నుండి వచ్చుచున్న లావా వలె వచ్చుచున్నది. లోపల అగ్ని కీలలు అనేక మంది ప్రజలను తాకు చున్నవి.వారు కేకలు వేస్తూ దు:ఖంతో ఒక విధంగా ఏడుస్తున్నారు నిజముగా శరీరమును కాల్చుకొన్న వారు మాత్రమే దీనిని అర్థంచేసుకొందురు. ప్రజలు వస్త్రహీనులైయున్నారు. జుట్టులేదు, ఒకరి సమీపముగా మరియొకరు నిలుబడి ఉన్నారు. పురుగుల వలె తిరుగుతున్నారు.మరియు అగ్ని వారి శరీరాన్ని తాకుచున్నది. దానిలోనికి బంధించబడువారు బయటపడుట బహుకష్టం దానియొక్క గోడలు చాలా లోతుగా ఉండి పైకి ఎక్కశక్యము కాని విధంగా ఉన్నవి మరియు అగ్ని దాని చుట్టు ఉన్నది.

అనుకోని రీతిగా అగ్ని కీలలు అన్ని వైపుల నుండి పైకి ఎగసి పడుచున్నవి. ప్రజలు బయటపడి వారు క్షేమముగా ఉన్నారు అనుకునేంతలోనే మరియొక అగ్నికీలము వచ్చి తాకుచుండేవి. ఒక పాప బాధితునికి విశ్రాంతి అనేది లేనేలేదు. నిత్య నరకాగ్నికి వీరు నియమింపబడ్డారు. మరియు వీరు తప్పింపబడలేని నరకపు అగ్నిలో కాలుతున్నారు “ ఈ ప్రజలు ఎవరు ” అని నేను అడిగాను. “ నా కుమారి వీరు నన్ను యెరుగనటువంటి ప్రజలు అని చెప్పెను.

## ఛూ తోమస్ మాట్లాడుతున్నారు.

పరలోకంలో ఆయన నాకు చూపించిన వన్నియుసంతోషకరమైనవి మరియు అద్భుతమైనవి, తర్వాత ఆయన నాకు నరకం చూపించాడు. ఆయన నన్ను నరకానికి తీసుకొని వెళ్లాడు, మొట్టమొదటి సారిగా నేను చూచినదేమనగా లోపల
అంతట అగ్నితో నిండి యుండెను. కాని అది లోతైన, అగాధమైన అంతంలేని గొయ్యి. ప్రజలు జుట్టు లేకుండా వస్త్రహీనులై ఉన్నారు. వారిలో ఎవరికి జుట్టు లేరు. వస్త్రము లేక ఉన్నారు. వారు ఒకరికి ఎదురుగా మరియొకరు నిలబడి ఉన్నారు. వారు అగ్ని నుండి దూరం అవుటకు వారు ఒకరినొకరు తోసుకొను చున్నారు. వారు కదిలినప్పుడల్లా అగ్ని వారిని వెనుక
ముందు, ముందు వెనుక వెంబడించుచున్నది. ఆ స్థలమంతా అగ్నితో నిండి ఉన్నది. ప్రజలు ఒకరి సమీపంలో మరియొకరు ఉన్నారు వారు చాలా బాధతో మరియు విచారంతో సహాయం లేక, సహాయము కొరకు ఏడుస్తున్నారు. మరల ఆయన రెండోసారి తీసుకొని వెళ్ళడు. అదే ప్రజలు నేను మరలా చూచాను. అక్కడ నేను అనేకమైన స్వరాలను ఆలకించాను. మరియు అక్కడ అనేక మంది తూర్పు దేశస్థులను చూసాను. ఒక స్త్రీ నా వైపు చేయి చాచి వేడి, వేడి అని అరచి నాతో చెప్పుచున్నది. నేను ఆమె వైపు చూచాను. మా యొక్క చూపులు కలుసుకొన్నవి అమె నా తల్లి అని గుర్తించిన తర్వాత నా హృదయం చలించిపోయి నేను ఏడవటం ప్రారంభించాను. అటువంటి బాధ నేను ఎన్నడు చూడలేదు. చాలా వేదన ఏం చేయాలో నాకు తెలియలేదు. ఆమె మాత్రం నా వైపు చేయి చూపుతూ మంట మంట అని అరుస్తూ ఉన్నది. ఆమె వద్దకు నేను వెళ్లి ఆమెకు సహాయం చేయాలని నేను ఆశపడుతున్నాను. తర్వాత నేను ఇతరులను చూడగా అక్కడ నా తండ్రి, నా పెంపుడు తల్లి, నా మేనల్లుడు మరియు నాకు తెలిసిన ఇద్దరు స్నేహితులున్నారు. ఓ! అది చాలా బాధాకారమైన జ్ఞాపకం నేనలా ఏడుస్తు
ఏడుసూన్త ఏడుస్తూనే ఉన్నాను. అప్పుడు ప్రభువైన యేసు నాతో చెప్పారు “కుమారి, నేను దీనిని నీకు చూపించుట మంచి కార్యం ఉన్నది. అయితే నేను నీకంటే ఎక్కువగా భాదపడుతున్నాను.” నేను చెప్పాను ప్రభువా నా తల్లి యవ్వన ప్రాయంలోనే మరణించినది ఆమె చాలా కాలం రోగస్థురాలుగా ఉన్నది.ఆమె చెడ్డ వ్యక్తి అని నేను అనుకోవడం లేదు.ఆయన చెప్పాడు, వారు ఎంత మంచి వారు అనేది విషయం కాదు. ఎవ్వరైతే నన్ను ఎరుగరో వారందరూ అక్కడికే వెళ్తారు. కాని నా హృదయంలో ఇలా అనుకున్నాను. నన్ను గాయపరుచుటకు ఎందుకు నాకు ఈ విధంగా చూపించారు. నేను దాని గురించి ఆలోచించాను, కాని నేను ఎన్నడు ఆయనను కోపగించుకొలేదు.నేను ఆయన ముఖం సరిగా చూడలేదు కాని ఆయన నాతో కలిసి ఏడుస్తున్నాడని చెప్పగలను . నేను ఆవిధంగా భావించాను. ఆయన చాలా భాదగా ఉన్నాడు. తర్వాత ఆయన నా తలను తాకి చెయ్యి పట్టుకొన్నాడు. మేము అక్కడ నుండి బయటకు వచ్చాము. మేము కలిసి నడుచు

చున్నంతలో నేను ఏడుస్తున్నాను. పుస్తకంలో వీటినన్నింటిని వివరించాను. అయితే తర్వాత నేను వినినప్పుడు విచారకర విషయమును చూపించాడు. అదిగర్భంలోనే మరణించిన శిశువులను గూర్చి, ఆయన నన్ను ఒక స్థలమునకు తీసుకొని వెళ్లాడు అది చాలా పెద్ద భవనం. అది ఒక విశాలమైన గృహం లాగా ఉన్నది. మేము లోపలికి వెళ్ళగా ఆ స్థలమంతా శిశువులతో నిండి ఉన్నది. వీరందరూ వస్త్రహీనులై ఉన్నారు. మరియు వీరందరు ఒకరిపక్క మరియొకరు పరుండి ఉన్నారు. ఓహ్ ! నేను ఏడవడం ప్రారంభించాను.
ప్రభువా, ఎందుకు ఇంత మందిపిల్లలు. ఆయన చెప్పాడు, వీరు గర్భంలో హత్య చేయబడినవారు. వీరిని ఏం చేయబోవుచున్నారని ఆయనను అడుగుగా, ఒకవేళ ఆయన తల్లి రక్షింపబడినది అయితే వారు పరలోకానికి వెళ్లరు. వారు వార బిడ్డ వారి బిడ్డలను తిరిగి పొందుతారని ఆయన చెప్పాడు .

## అతిధి మాట్లాడుతున్నారు.

ఆమె 17 వ సారి పరలోకానికి వెళ్ళినప్పుడు, ఇదే పరలోకానికి ఆఖరి ప్రయాణమని యేసు ఛూ తో చెప్పారు.. దీని గురించి ఆమె ఈ విధంగా చెప్పినది.

" ఆయన యొక్క మాటలు నన్ను లోతుగా కదిలించినవి. ప్రభువు మీద వున్న ప్రేమతో నా హృదయం కేకలు

వేసినది. ఆయన నిలబడ్డారు. మేము విడిచిపెట్టడానికి అది సమయమని తెలుసుకున్నాను. కాని నా హృదయములోనికి ఒక ధృడ నిశ్చయత వచ్చినది. ఏమనగా, నేను నా ప్రభువుతో శాశ్వతంగా ఉండబోవుచున్నాను. మరియు ఆయన నాతో భూమి ఎల్లప్పుడు ఉంటుంది. దుస్తులు మార్చుకొనే గదిలో ప్రభువు దూత నన్ను గట్టిగా కౌగిలించుకొనెను అది గొప్ప అందమైన
అనుభూతి. అది ప్రేమతో నిండి ఉంది. అచ్చటెల్లప్పుడు దయ, కరుణ రెండు కనబడుచుండేవి. నేను దుస్తులు మార్చుకొనుచుండగా, అబ్రహాము మరియు దూత మరియొకసారి కౌగలించుకొనెను. ఈ దూతకు సొగసైన జుట్టుఉండెను. తెల్లని
వస్త్రము కిందికి జారుతుండెను. మరియు ముఖము ప్రకాశవంతంగా ఉండెను. నేను ప్రభువు వైపు చూచుచుండగా దూత

చూసి నవ్వెను.

## ఛూతోమస్ మాట్లాడుతున్నది.

ప్రభువైన యేసు 17వ సారి పరలోకానికి తీసుకువెళ్ళుచున్నప్పుడు ఆయన వేషములను చూపింఎను. అది నాకు పరలోకమునకు ఆఖరి దర్శనం. ప్రభువైన యేసు చెప్పెను. నీవు ఇచ్చటకు వచ్చుట ఆఖరిసారి. అంత్య దినము వరకు నేను నిన్ను ఇచ్చటకు తీసుకురాను. అదియే ఆఖరి దినమని నాలో నేను భావించాను. నేను యేసును చూచి ఏడ్చుట ప్రారంభించాను. ఎందుకనగా నాకు ఆస్థలమును విడుచుట నాకు ఇష్టం లేదు. నేను ఆయన చేతిని పట్టుకొని ప్రభువా నన్ను
ఇక్కడి నుండి పంపించవద్దు, ఎందుకనగా నేను ఆయనతో పరలోకానికి వెళ్ళు ప్రతిసారి నేను బాధాకరమైన సంఘటనలు చూచాను, కాని సంతోషము సమాధానము నాలో వుండేవి. బాధ ఉన్నప్పటికి నాకు సంతోషం సమాదానం ఉన్నది. గొప్ప ప్రేమ, దాని కొరకు అనేకమైన దినాలు ఏడ్చాను.

## అతిధి మాట్లాడుట.

తన యొక్క సంఘమును గూర్చి మరియు యేసు క్రీస్తు రాకడను గూర్చి బైబిల్ చెప్పుచున్నది.1థెస్సలోనీయులకు వ్రాసిన పత్రిక 4;16 లో ఈ విధంగా ఉన్నది. "ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును. క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు. ఆ మీదట సజీవులమై నిలిచి యుండు
మనము వారితోకూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశ మండలమునకు మేఘముల మీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడా ఉందుము". ఇది సంఘమును గూర్చిన మాట.

## ఛూ మాట్లాడుతున్నారు.

వీటన్నింటి తర్వాత కొన్ని వారముల తర్వాత ప్రభువైన యేసు ఆయనతోపాటు ఆయన నన్ను ఆత్మ శరీరంతో నన్ను ఆయన సముద్రం యొద్దకు తీసుకొని వచ్చెను. మేము ఎప్పుడు కూర్చొన్న స్థలములో కూర్చున్నాము. తర్వాత ఆయన

చెప్పెను. నేను నీకు కొన్ని చూపిస్తాను. ఆయన చెప్పిన క్షణములోనే నేను దర్శనమును పొందుకొన్నాను. ఆయన ప్రత్యేకమైనవిషయంను చెప్పుచున్నారు. నా యొక్క శరీరమును గూర్చినటువంటి ప్రత్యేకమైన దర్శనా స్వరమును పొందాను. ఆ స్వరము చాలా వ్యత్యాసమైనది. మరియు దర్శనము చాలా ఎక్కువ సమయం ఉన్నది. అప్పుడు నేను పెద్ద పెద్ద శబ్దములు ఆలకించాను, ప్రపంచమంతా కూలిపోవుచున్నట్లు భావించాను, చాలా పెద్దగా భయంకరమైన శబ్దములు, అప్పుడు నేను చూడగాగాలి అంతా తెల్లగా కనబడెను. ప్రజలు తెల్లని వస్త్రం ధరించి అంతా ఏగురుచున్నారు, అంతట ధ్వని,. మాయమగుచున్నారు. గాలి అంతట ధ్వనితో నింపబడినది. అది సంఘము ఎత్తబడుట అని తెలుసుకొన్నాను. నేను నవ్వుతు ఏడుస్తూ, కేకలు వేస్తూ, సంతోషించుచూ ఉన్నాను, అప్పుడు నేను నా యొక్క మనుమరాలిని చూచాను. ఆమె వయసు 10 నెలలు మాత్రమే. ఆమెకు ఇంకను జుట్టు రాలేదు. ఆమె అకస్మాత్తుగా గది కిటికిలో నుంచి ఏగురుచున్నది. తెల్లని వస్త్రం దరించుకొని, ఆమెజుట్టు భుజములను దాటెను. అది ఎంతసంతోషకరమైనదో మీరు ఊహించగలరు. మరు నిమిషంలోనే నా మరియొక
మనవరాలు. ఆమెకు 4 నెలలు మాత్రమే. ఆమెకు జుట్టు లేదు. ఆమె కూడా ముందు మనవరాలివలె కిటికిలో నుంచి బయటకు వెళ్ళుచున్నది. ఆమె జుట్టు కూడా ముందుట ఆమె వలె క్రిందకు దిగి ఉన్నది. నేను ఎన్నడు ఆనందించిన విధంగా నవ్వుచూ, ఏడుస్తూ కేకలువేయుచూ ఉన్నాను. నా ఇంటి వారందరు నన్ను ఆలకించుచుండెను. నా భర్త ఇంటి వద్ద లేకపోవుట మంచిదయినది. ఒక వేళ ఆయన ఇంట్లో ఉండి ఉంటే నాకేదో పిచ్చిపట్టిందని భావించేవారు.

ఇది జరిగిన తర్వాత దేవుడు నాకు మరియొక దృశ్యాన్ని చూపించాడు. ఈ దృశ్యం చాలా బాధాకరమైనది. ఇది భయంకరమైనది.

## అతిధి మాట్లాడుతున్నది.

సంఘం ఎత్తబడిన వెంటనే గొప్ప విచారమును గూర్చి భయపడి మాట్లాడుచున్నది. మత్తయి 24;21-22 లో యేసు చెప్పాడు. "లోకారంభము నుండి ఇప్పటి వనకు అట్టి శ్రమ కలుగలేదు. ఇక ఎప్పడును కలుగబోదు. ఆదినములు తక్కువచేయబడక పోయిన యెడల ఏ శరీరియు తప్పించుకొనడు. ఏర్పరచ బడినవారి నిమిత్తము ఆ దినములు తక్కువ చేయబడును". ఇది మహా శ్రమల కాలంగాతెలియజేయబడినది.

## భూ మాట్లాడుతున్నది.

దీని తర్వాత ప్రభువైన యేసు మరియొక దర్శనం చూపించారు., ఇది ఏమనగా ప్రజలు విడువబడుట వీరిలో అనేకమంది క్రైస్తవులు ఉన్నారని నమ్ముచున్నాను. అందుచేతనే వారు పరుగెడు తున్నారు కదా? వారు ఒకవేళ క్రైస్తవులు కాకపోతే మీకు తెలుసా వారు పరుగెత్తి వుండేవారుకాదు. కాని పోలీసులు అచట ఉన్నారు, ప్రజలు అన్నిచోట్ల ఉన్నారు. మరియువారు పరుగెడుతూ భయకంపితులై భయపడుతున్నారు, వారి యొద్దకు వెళ్తున్నారు, పర్వతము యొద్దకు పరుగెడుతున్నారు.వారికి ఎక్కడకు వెళ్ళాలో తెలియడం లేదు. వారు ఆ విధంగా తరమ బడుచున్నారు. మీకు తెలుసా! వారు భూతమును
చూసి తరమబడుచున్నట్లు తరమబడుతున్నారు. బాలా భయంకరము చూడండి భయము అది చాలా భయమునిచ్చును. ఇదిజరిగిన తర్వాత ప్రభువైన యేసు నాతో ఈ విధంగా చెప్పెను. ప్పుడు నీవు చూచిన వన్నియు ఆ దినమున ఇవన్నియు కూడా సంభవించును. మరియు ఆయన నాతో చెప్పాడు, నా ప్రజలందరు ఎత్తబడియున్నారు. సాతాను ఈ ప్రపంచమును తీసుకొని మరియు ప్రతి ఒక్కరి మీద వాని 666 సంఖ్య వేయించు కొవాలని కోరుచున్నాడు. వారు వారి హృదయాన్ని యేసుకిచ్చారు. వారు యేసుతో వాశ్వతంగా ఉండాలని కోరుచున్నారు,. ప్రకటన 20;4. మరియు తర్వాత ఆ క్రూర మృగము యొక్క 666
సంఖ్య వేసుకొన్న వారు అగ్ని గంధకములలోనికి త్రోసివేయబడుదురు. విశ్రాంతి లేకుండా రాత్రి పగలు వారందరూ కాల్చబడుదురు. ప్రకటన 14;11. కనుక ప్రతి ఒక్కరు ఈ విషయము తెలుసుకొని గుర్తించుకోవాలి. శిరచ్ఛేదనం కాబడక ముందు
వారు అనేకమైన శ్రమలను పొందుతారు. ఎందుకనగా సాతాను అంత సులభంగా వారిని విడిచి పెట్టదు. కనుక ఈ సందేశమును ఆలకించిన ప్రతి ఒక్కరు దయ చేసి మీరు యేసుతో సరియైన సంబంధం లేకపోయినట్లైతే దయచేసి మీరు రక్షణ
కొరకు ప్రయత్నించండి. మీరు ఒకవేళ విడువబెట్టబడిన బాధ ఏమి లేదు. దయ చేసి మీరు ఆ క్రూర మృగము యొక్క

సంఖ్యను వేయించుకొన వద్దు ఎల్లప్పుడు నరకంలో అగ్నిలో కాల్చబడుట కంటే కొంత కాలం శ్రమ పడుట మంచిది. కనుక దయచేసి నేను చెప్పదానిని ఆలకించుము.

## అతిధి మాట్లాడుట.

పరలోకం వాస్తవమైనది అనే పుస్తకం అనేక భాషలలో తర్జుమా చేయబడిప్రపంచమంతటా పంచబడి యున్నది. మరియు ఈ యొక్క పుస్తకం యం.పి.3 వర్షన్‌లో కూడ రూపొందించబడింది. మీరు దీనిని ఆన్‌లైన్‌లో కూడ కోరుకొన వచ్చును.

## భూ తామస్ మాట్లాడుట

మంచిది. పుస్తకం గొప్ప పనిని చేయుచున్నది. ఈ యొక్క పుస్తకం అంతర్జాతీయంగా కొనుగోలు చేయబడినది. ప్రభువు డా॥ యాంగిచో గారిని దేవుడు వాడుకొన్నారు. ఆయన ఈ పుస్తకాన్ని అనువదించారు. ఆయన దీనిని తర్జుమా చేయుటకు 2 నెలలు పట్టినది. మామూలుగా ఇది 6-7 నెలలు పడుతుంది. ఆ యొక్క పుస్తకం ముద్రించబడిన తర్వాత ఇది కొరియాలో ఎక్కువగా అమ్ముడైన పుస్తకాలలో మొదటిదిగా నిలిచినది. మరియు దేవుడు డా॥ యాంగిచో గారిని అద్భుతంగా వాడుకొన్నారు. వీరి సంఘంలో 8 లక్షల మంది సభ్యులు ఉన్నారు. కనుక దేవుడు ఈ పుస్తకం కొరకు దేవుడు ఆయనను ఏర్పాటు చేసుకొన్నారు. ప్రభువా నీకు స్తోత్రం, ఈ పుస్తకం ప్రభువు యొక్క అంత్యకాల పుస్తకమైనది. ప్రతి క్రైస్తవుడు ఈ పుస్తకాన్ని చదవాలని మరియు అనేకులకు సాక్షిగా ఉండాలని ఆయన కోరుచున్నారు. అనేక మంది ప్రజలు ఇప్పటికే దీనిని చేయుచున్నారు. వారు ఒక పుస్తకం కొనిన తర్వాత డజన్ల కొద్ది, వందలాది పుస్తకములు కొన్నారు. మరియు వారు చెప్పున్నారు చక్కని సాక్షిగా ఉండుటకు బైబిల్ తర్వాత ఈ యొక్క పుస్తకమే మంచి సాధనంగా ఉన్నదని చెప్పున్నారు. నేడు అనేకమైనఈ మెయిల్స్‌ను ప్రతిదినము పొందుచున్నాము. దీని కొరకు నాకంటు సమయం లేకుండా పోతుంది. మరియు ప్రత్యేకంగా 12-13 వయస్సు ఉన్న పిల్లల నుండి ఇ-మెయిల్స్ పొందుచున్నాము. వారు రాస్తున్నారు. ఈ పుస్తకాన్ని అదికముగా
ప్రేమిస్తున్నామని. వారు యేసును ప్రేమిస్తున్నారు, మరియు ఇది యేసు పుస్తకమని చెప్పున్నారు. వీరు ఈ పుస్తకం ద్వారా మార్చబడినారు. మరికొంతమంది చెప్పుచున్నారు. నేను స్కూల్ మాని దేవుని సేవ చేయాలని చెప్పున్నారు. మీరు స్కూలు మానవద్దని నేను చెప్పుచున్నాను. మీరు విద్యావంతులు కావాలని దేవుడు కోరుచున్నాడు. మీకు తెలుసా నేను వారితో ఈ
విధంగా చెప్తాను. ఐతే నేను చెప్పెదేమిటంటే మీరు చేసే ప్రతీ పనిలో యేసుకు ప్రధమ స్థానమివ్వండి.

మంచిది ప్రతిదానిని గురించి ఆయన పట్టించుకొనెను. ప్రారంభం నుంచి చివరి వరకు ఆయనకు చెప్పెను. నేను అనేక విషయముల గురించి చింతించుచున్నాను. అయితే ఆయనచెప్పెను నీవెందుకు చింతిస్తున్నావు. ఇది నా పుస్తకము దీనిని నేను పట్టించుకొంటాను అని ఎల్లప్పుడు చెప్తుండేవాడు. కనుక ప్రారంభం నుండి చివరి వరకు ఆయనే పట్టించుకొన్నాడు. ఆ పుత్తకం చదివిన ప్రతివారు ఇది ఆయన పుస్తకమని మరియు దీనిని గురించి ఆయన బాధ్యత తీసుకున్నాడని తెలుసుకొన్నారు. మరియు ఆయన ఈ పుసన్తకమును గూర్చి చేసిన వాగానములను ఆయన ఎరవేర్చాడు. ఇప్పుడు కేవలం
నాయొక్క నాట్య పరిచర్య మాత్రమే మిగిలిపోయినది. నా నాట్య పరిచర్యను తర్ఫీదు ఇచ్చాడు. ఇది పరిశుద్ధ నాట్యము. నేనుసంఘంలో 2 సం॥లు ఆయన మీద ఆనుకొనియున్నాను. ఎదురు చూచుట అనేది దేవుని పరిచర్యలో చాలా కష్టమైన పరిచర్య.మీకు తెలుసా ఈ పుస్తకము విడుదల కాక ముందు 7 సం॥లు దీని కొరకు నేను ఎదురుచూచి యున్నాను. కొన్ని సమయాలలో ఆయన ఈ పుస్తకాన్ని విడుదల చేస్తాడా అని అనుకొన్నాను. కాని ఆయన తన వాగ్ధానాలను నెరవేర్చుకొన్నాడు.

## అతిధి మాట్లాడుట

ఆమె పరలోకపు ఆఖరి ప్రయాణంలో యేసు 'భూ' కి ప్రత్యేకమైన వాగ్ధానం చేయుచున్నాడు.

## భూ తోమస్ మాట్లాడుట

మంచిది. నా ఆఖరి సందర్శనం నుండి నేను ఈ పుస్తకంను గూర్చిన బాధ్యతను చేపట్టబడి యున్నాను. తర్వాత ఆయన నన్ను సముద్రం యొద్దకు తీసుకొని వచ్చాడు. అక్కడ కొన్ని గంటలు సమయంను గడిపియున్నాము. అక్కడికి ప్రతి సోమవారం తీసుకొని వస్తానని చెప్పెను. అది మే 27, 1996. అప్పటి నుండి ఆయన ఎన్నడుకూడ దానిని చేయకుండలేదు. ప్రతీ సోమవారం ఆయన నన్ను రూపాంతరం పరచబడిన శరీరంతో ఆయన నన్ను తీసుకొని వచ్చెను. ప్రతీ సోమవారం 12గంటలు దాటిన తర్వాత కొద్ది నిమిషాలలో మేల్కొలిపేవాడు. 30 నిమిషాలు పాట నా యొక్క శరీరరాన్ని ఆయన కుదిపేవాడు.ఖచ్చితంగా 30నిమిషాలు కొద్దిగా ఎక్కువ కాదు. కొద్దిగా తక్కువ కాదు. ఆయన సన్నిధితో

ఆయన ఆత్మ శరీరముతో మరియునా ఆత్మ శరీరములో కలిసి మేము సముద్రం వద్దకు వెళ్ళేవాళ్లము. మేము అక్కడికి వెళ్లినప్పుడల్లా ఆయనే ఎక్కువ మాట్లాడేవాడు నేను ఆలకించేదాన్ని. తర్వాత నేను పాడి నా ఆత్మ శరీరంతో నాట్యం చేసేదాన్ని. అది నా యొక్క జీవితంలో శ్రేష్ఠమైనది.

## అతిధి మాట్లాడుట

యేసు కల్వరి శిలువులో మరణించుటకు గల కారణం ఏమనగా యోహాను 3;16 కాగా దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. కనుక రోమా 10;9. అదేమనగా యేసు ప్రభువని నీవు ఒప్పుకొని దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయం నందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు.

## థూ తోమస్ మాట్లాడుట

"నీవు మరణించిన తర్వాత ఎవరు పట్టించుకొంటారు అని అనేక మంది ప్రజలు చెప్పుట ఆలకించాను. హి.........హి.........హి........ మీకు తెలుసా! అలా చెబుతుంటారు. అప్పుడు నేను చెబుతాను నీవుచనిపోయిన తర్వాత నీగురించి నీవే

పట్టించుకోవాలి. ఇది నేను సాక్ష్యం ఇస్తున్నప్పుడు జరిగినది. నీవు మరణించిన తర్వాత నీవు రెండే రెండు స్థలాలకు వెళ్తావుపరలోకానికిగాని నరకానికి గాని అతడు అన్నాడు హీ......హి...... మరణం తర్వాత ఎవరు పట్టించుకొంటారు. మరణం తర్వాతఏమి జరుగుతుంది తెలియక వారు ఆ విదంగా మాట్లాడుతారు నీ చావు తర్వాత నీవే పట్టించుకోవాలని చెప్తుంటాను.

ఎందుకు? నీవు మరణించిన, నీ శరీరం మరణించిన నీ ప్రాణ ఆత్మలకు మరణమనేది లేదు. అందుచేత వేదన, సంతోషం,ఆనందం అన్నీ నీకు జ్ఞాపకముంటాయి. అవన్ని నీవు బ్రతుకున్నప్పుడు లాగానే ఉంటాయి. కనుక ఇంకా మీరు నమ్ముటలేదా, వారు నా మీద కోప్పడ్డారు. నేను చెప్పినవన్నీ ఒక దినమున మీరు జ్ఞాపకం చెసుకుంటారని చెప్తాను. యేసు మీకుతెలుసా?నాకు దేవుడు తెలును అని వారు చెప్పాడు. మంచిది, యేసే దేవుడని చెప్పాను. ఆయనే తండ్రి ఆయనే పరిశుద్ధాత్మ సమస్తమును ఆయనే యేసు ఎవరో మీకు తెలియకుండా దేవుడు నాకు తెలును అని చెప్పుచున్నట్లయితే అది మిమ్మును

పరలోకమునకు తీసుకొని వెళ్ళదు.

నేను అలా మాట్లాడుతూనే ఉంటాను. కాని అనేక మంది ప్రజలు నా మాటలనుఆలకించరు. అయితే నేను చెప్తుంటాను. ఇప్పుడు నా మాటల యందు నమ్మకం లేదా నాకు తెలును ఒక దినాన మీరు నమ్ముతారు. వారు రక్షణ గూర్చిన వార్త అంగీకరించకపోయిన నేను మాట్లడతాను ఒక దినమున దేవుని ప్రజలందరు పైకెత్తబడతారని మీరు తెలుసుకుంటారు. అప్పుడు నేను మీకు చెప్పుచున్న మాటలు జ్ఞాపకమొస్తాయి. అందుకే నేను మీకు చెప్పుచున్నాను 666 ముద్రను మాత్రంవేయించుకోవద్దు. ఒకవేళ మీరాముద్ర వేయించుకుంటే మీరునరకంలో యుగయుగములు కాలుతూ ఉండవలసినదే. కనుకమీరు దయచేసి దయచేసి దయచేసి ఆ 666 ముద్ర మీరు వేయించుకోవద్దు. దయచేసి మీరు ఈ విషయాన్ని గుర్తుంచుకొంటారా? అయితే కొందరు సరే అంటారు. దీనిని గూర్చి అనేక మంది ప్రజలకు చెప్తాను.

ఇంతకు ముందు ఎన్నడు రక్షణను గూర్చి ప్రార్థించనివారు, ఇప్పుడు ప్రార్థిచాలని కోరుచున్నాము. దయచేసి నా

వెనకే నేను చెప్పినది చెప్పండి. ప్రభువా నా రక్షకుడిగా ఉండండి. నీవు నా పాపములన్ని క్షమించి నా యొక్క పాపములన్నినీ యొక్క రక్తముతో కడగండి. ఈ క్షణం నుండి నాజీవితంలో ప్రతీదానిని స్వాధీనపరుచుకొనండి. యేసు నీ పరిశుద్ధాత్మతోనింపండి. నీ మహిమార్థమై నన్ను బలపరచండి. నేను నిన్ను సేవిస్తున్నాను నిన్ను ప్రేమిస్తున్నాను. నా జీవితాంతం నిన్ను సేవిస్తాను. మరియు అనేక మంది జీవితాలలో మార్పు తీసుకొని వస్తాను. తండ్రి నీ కుమారునిగా నన్ను చేర్చుకున్నందుకు నీకు వందనాలు యేసు పరిశుద్ధమైన నామములో

ఆమెన్. హల్లెలూయ. నాతో కలిసి ప్రార్ధన చేయుచున్నవారు దయచేసి చర్చికి వెళ్ళండి. పాస్టర్ ద్వారా దేవుని మాటలను

ఆలకించండి. మరియు బైబిల్ చదవండి. ధ్యానం చేయండి. దినమునకు అనేకసార్లు ప్రార్ధన చేయండి. యేసుతో సహవాసమును కలిగివుండండి. మీకు వందనాలు, హల్లెలూయా, ఆమెన్.

## అతిధి మాట్లాడుట

ఈ యొక్క కార్యక్రమమును చూస్తున్న మీకు ఛూ తోయస్ మినిస్టరీస్ తరుపున  మీకు వందనములు తెలుపుచున్నాను. పరలోకము వాస్తవమైనది  దీనిని గురించి యేసు తన సంఘం గురించి త్వరగా రాబోవుచున్నాడని చెప్పుచున్నాడు. కనుక మీరు సిద్ధపడి సమస్త మహిమ దేవునికే చెల్లించండి.